# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 31 ఆగస్టు 2024 Digital Edition


## ఆ మొక్కలు ఎవరూ నాటొద్దు..




### కోనోకార్పస్ వల్ల మనిషి ప్రాణాలకే ముప్పు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**ప్రజా గొంతుక డెస్క్**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వన మహోత్సవం సందర్భంగా ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. మరోసారి కోనో కార్పస్ మొక్కల గురించి అలర్ట్ చేశారు. అరబ్ దేశాలే కోనో కార్పస్ మొక్కలను వద్దనుకున్నాయని గుర్తు చేశారు. ఈ మొక్కల వల్ల అనర్థాలు అధికంగా ఉన్నాయని.. భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఈ మొక్కను నాటడం మానేయాలని ప్రజల్ని అలర్ట్ చేశారు పవన్ కళ్యాణ్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశీయ మొక్కల పచ్చదనంతో కళకళలాడాలన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ వన మహోత్సవంలో పాల్గొనాలని ఇది సామాజిక బాధ్యత అన్నారు. అన్య జాతుల మొక్కలను పెంచడం మానేద్దామని.. దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పవన్ కళ్యాణ్ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. అలాగే కొన్ని మొక్కల పెంపకానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. అరబ్ దేశాల్లో పచ్చదనం కోసం కోనోకార్పస్ జాతి మొక్కలను విరివిగా పెంచారన్నారు పవన్ కళ్యాణ్. అయితే తర్వాత వాటి దుష్ప్రభావం అర్థం చేసుకొని అరబ్ దేశాలే ఈ మొక్కను వద్దనుకొని నిషేధించాయని చెప్పుకొచ్చారు. దేశంలోనూ తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌ను నిషేధించాయన్నారు. కోనోకార్పస్ వల్ల జరిగే అనర్థాలు అధికంగా ఉన్నాయని.. భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయన్నారు. కోనోకార్పస్ మొక్కను పశువులు తినవని.. పక్షులు గూడుపెట్టుకోవన్నారు. చెట్లను ఆశ్రయించే క్రిమికీటకాలు రావని.. పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను పెంచుకోవడం సరికాదన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలని సూచించారు.

## మంత్రి పొంగులేటి కుమారుడి రికార్డ్..

**ప్రజా గొంతుక డెస్క్**




ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న రాజకీయ నాయకుల్లో ఒకరైన మంత్రి పొగులేటి శ్రీనివాస్ రెడ్డి.. రాష్ట్రంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యే అభ్యర్థి. కాగా.. ఇప్పుడు ఆయన కొడుకు హర్షారెడ్డి కూడా తండ్రిని మించిన కొడుకుగా రికార్డు సృష్టించాడు. అప్పుడు 433.93 కోట్లతో తండ్రి ధనిక ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలవగా.. ఇప్పుడు 30 ఏళ్ల వయసులోనే హైదరాబాద్లో అత్యంత సంపన్నుల్లో ఒకరిగా పొంగులేటి హర్షారెడ్డి నిలిచి.. రికార్డు సృష్టించాడు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనయుడు పొంగులేటి హర్షా రెడ్డి రికార్డు సృష్టించాడు. 30 ఏళ్ల వయసులోనే అత్యంత సంపన్నుల జాబితాలో స్థానం సంపాధించుకుని.. తండ్రికి తగ్గ కొడుకు అనిపించుకుంటున్నాడు. తండ్రి మొదలుపెట్టిన వ్యాపారాలను చూసుకోవటమే కాకుండా.. వాటిని లాభాల బాటలో నడిపించటంతో పాటు కొత్త సంస్థలను స్థాపించి.. చిన్న వయసులోనే అత్యంత సంపన్నుల జాబితాలో చేరటం విశేషం.

## టీటీడీ' తరహాలో యాదాద్రి గుడి బోర్డు: సీఎంరేవంత్

**ప్రజా గొంతుక డెస్క్**




యాదగిరిగుట్ట దేవాలయం అభివృద్ధిపై అధికారులకు సీఎం రేవంత్రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి గుడి అభివృద్ధి పనులపై సీఎం సచివాలయంలో రివ్యూ చేశారు.యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు ఇవ్వాలని సీఎం అధికారులను కోరారు. భక్తుల సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన వివరాలు అందించాలని ఆదేశించారు.ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు అర్ధంతరంగా వదిలేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్లాలని సీఎం సూచించారు.

## తిరుమల శ్రీవారికి చెన్నై భక్తుడి ఖరీదైన కానుక..

### ఏకంగా 16 బైక్‌లు, విలువ ఎంతంటే!

**ప్రజా గొంతుక డెస్క్**




శ్రీవారికి భక్తులు భారీగా విరాళాలు అందజేస్తున్నారు.. ఈ మూడు రోజుల్లోనే భక్తులు భారీగా విరాళాలు, కానుకలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బ్రదర్స్ రూ. 3.7 కోట్లు విరాళం అందించారు. అలాగే కర్ణాటక, తమిళనాడుకు చెందినవారు వాహనాలను టీటీడీకి అందజేశారు. తాజాగా చెన్నైకు చెందిన మరో భక్తుడు టీటీడీకీ ఏకంగా 16 బైక్‌లను కానుకగా అందజేశారు. తిరుమల శ్రీవారి ఆలయం ముందు పూజలు నిర్వహించిన తర్వాత తాళాలను టీటీడీ ఈవో, అడిషనల్ ఈవోలకు అందజేశారు.తిరుమల శ్రీవారికి మరో భక్తుడు కానుకల్ని అందజేశారు. తమిళనాడు రాజధాని చెన్నైకు చెందిన వేణు సుదర్శన్ టీవీఎస్ మోటార్స్‌ను నిర్వహిస్తున్నారు. ఆయన మొత్తం 16 బైక్ (15 ఎలక్ట్రిక్ బైక్)లను టీటీడికి అందజేశారు. తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఈ బైక్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా.. ఆ తర్వాత దాత బైకుల తాళాలను టీటీడీ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జే శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, టీటీడీ డీఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ 16 బైక్‌ల విలువ రూ. 22 లక్షలని దాత వేణు సుదర్శన్ తెలిపారు.

## ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు మరోసారి గడువు పొడిగింపు..

**ప్రజా గొంతుక డెస్క్**

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు.రాష్ట్రంలోని జూనియర్‌కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని, అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు.ఇక ఇంటర్లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్సైట్లో పొందుపరిచారు. ఆ జాబితా ఆధారంగా అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

Telangana State Board of Intermediate Education

## గుజరాత్ లో కుండపోత వర్షాలు, వరదలు...

### తెలంగాణకూ భారీ వర్షసూచన..!

**ప్రజా గొంతుక డెస్క్**



దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఇప్పటికే గుజరాత్ రాష్ట్రం వర్షాలు వరదలతో అతలాకుతలమవగా.. తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణకు 'యెల్లో' అలర్ట్ జారీ చేసింది. సెప్టెంబర్ 3 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం వెల్లడించింది.దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఇప్పటికే గుజరాత్ రాష్ట్రం వర్షాలు వరదలతో అతలాకుతలమవగా.. తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణకు 'యెల్లో' అలర్ట్ జారీ చేసింది. సెప్టెంబర్ 3 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా శుక్రవారం కుంభవృష్టి కురుస్తుందని అంచనా వేసింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు కూడా ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

# నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు భారీగా పెరుగుతున్న వరద



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//షేక్ షాకిర్ నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా:జిల్లాలోని బహుళార్థక సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్ కు ఎగువ నుండి వరద ఉధృతి పెరగడంతో 26 క్రస్టు గేట్లు ఎత్తి 3,33,864 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.50 అడుగులుగా ఉంది.పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలుగా ఉంది.ఇన్ ఫ్లో 2,98,327 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3,81,323 క్యూసెక్కులుగా ఉంది.

# అలా వెళ్లి ఇలా వచ్చారు తిరిగి సొంతగూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గురువారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి శుక్రవారం స్వంత గూటికి చేరిన గంగ పుత్ర సంఘ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కోడలి నాగేష్ ,కాముని కిషన్, గంగారం,గర్రబోయిన నాగరాజు,ఎంపటి కృష్ణ,పూస నాగరాజు , కరెబాల్ సత్తయ్య, కిషన్ , పూస నర్సింగరావు, ముద్దగాళ్ల సంజీవ్, సంజీవ్ ,ప్రముఖ సంఘ సేవకుడు పబ్బ మహేష్ గుప్తా అధ్యర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మాజీ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య ఉన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ తాజా మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్, వంజరి కొండల్, లక్ష్మీనారాయణ, పంబాల సంతోష్, మండల యువజన అధ్యక్షుడు పవన్ కుమార్ గుప్త ,తాజా మాజీ భోజ్య తండా సర్పంచ్ రాజు, నాయక్ బిజిలిపురం తాజా మాజీ సర్పంచ్ పోచయ్య, బాసంపల్లి రామాగౌడ్ వెంకటేష్, అర్జున్,కొత్తకోట వెంకటేష్,నరేష్ పీఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ నాయక్ అస్లీ అనే మహిళపై దాడి కేసు నమోదు చేసిన పోలీసులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్,అస్లీ పై నేనావత్ బుజ్జి,అతని కుమారుడైన క్రాంతి,దీపిక దాడికి పాల్పడిన ఇద్దరి పై కేసు నమోదు చేశారు. దానికి గురైన అస్లీ ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు అయినట్టు ఏఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. ఇది మొదటి సారి కాదని ఇంతకు ముందు కూడా పై నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

# ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసపు చివరి శుక్రవారం కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దేవాలయ అర్చకులు అన్నవజ్జుల కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వరలక్ష్మిదేవి వ్రతకథను చదివి వినిపించారు. అంతకు ముందు మహిళా భక్తులచే లలితా పారాయణం,వాసవి పారాయణం నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు శింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ఈగ రామయ్య, చిలుకల శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయండి

దేవరకొండ ఎమ్మెల్యే, నేనావత్ బాలు నాయక్
ప్రజా గొంతుక ఆగస్టు 30 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



విషయం: తూర్పు పల్లి గ్రామం నుండి కోమటి తండ వరకు బి టి రోడ్డు నిర్మాణం పూర్తి గురించి విన్నపము. పై విషయము పురస్కరించుకొని కోమటి తండా ప్రజలైన మేము తమరి దృష్టికి తీసుకురాదలిచిన విషయం ఏమనగా తూర్పుపల్లి గ్రామం నుండి కోమటి తండ వరకు సుమారుగా నాలుగు కిలోమీటర్ల పొడవు ఉన్న దారి పై ప్రయాణాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. అత్యవసర సమయాల్లో, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల అనేక గుంతలు ఉండడం వల్ల ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది. దీనికి సంబంధించి బి.టి రోడ్డు ఇప్పటికే మంజూరు అయినది. తమరు దయతలిచి ఇట్టి పనిని ముందుకు తీసుకెళ్లి త్వరిత కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయగలరని కోరుచున్నాము. అలాగే ఇదే గ్రామ పంచాయతీ పరిధిలోని పోట్య తండ కు సంబందిచి 10000 లీ? మంచినీటి ట్యాంకు కూడా మంజూరైనది. దీని నిర్మాణం కూడా ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా మనవి,( కోమటి తండా, కేశ్య తండ, పోట్య తండ) ప్రజలమైన మేము ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాము. మాపై దయతో పై రెండు పనుల నిర్మాణ కార్యాక్రమాన్ని పూర్తి చేయగలరని మనవి చేస్తున్నాము.

కోమటి తండా, కేశ్య తండ, పోట్య తండ

# తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన గంగపుత్ర సంఘం నాయకులు.



మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో,

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో గంగ పుత్ర సంఘం నాయకులు, గురువారం రోజున బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ పార్టీలో చేరి శుక్రవారం రోజున ఉదయం తిరిగి బిఆర్ఎస్ పార్టీలో, సాయంత్రానికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. గంగపుత్ర సంఘం సభ్యులు మేము అందరం కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని ,అందుకే నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజారెడ్డి మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ గార్ల సమక్షములో కాంగ్రెస్ పార్టీ లో నిన్న నే చేరాము అని తెలియచేసారు. ఇకముందు కూడా కాంగ్రెస్ పార్టీ నీడలోనే కొనసాగుతామని నవీన్ గుప్త నాయకత్వములోనే పని చేసి గ్రామా అభివృద్ధికీ మరియు కాంగ్రెస్ పార్టీ అబివృద్ధకై పని చేస్తామని తెలియజెశారు. ఈ కార్యక్రములో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త , గంగపుత్ర సంఘం నాయకులు కొడాలి నాగేష్ , కాముని కిషన్,గంగారాం,ఎంపటి కృష్ణ ,కరవాల సత్తయ్య, కాముని కిషన్,జీడిపల్లి నాగరాజు, పూస నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, ఈసరపు రాజు గౌడ్, బాసంపల్లి ప్రభులింగం వజ్జ శ్రీను, లస్కారి ఆంజనేయులు , సరిగారి నారాయణ,ఈసరపు శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.



హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.
శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, ఆగస్టు 30:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల అర్హులైన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను స్థానిక రైతు వేదిక వద్ద అందజేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి సంబంధించిన 151 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చెక్కుల విలువ పద్దెనిమిదిన్నర లక్షలు ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు తమ సంపాదించిన ఎక్కువ శాతం డబ్బును ఆరోగ్యం కోసమే ఖర్చు చేస్తున్నారని, పేద ప్రజల ఆరోగ్య సంక్షేమానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చెక్కులు రాని లబ్ధిదారులకు తొందరలోనే ప్రభుత్వం నుంచి వచ్చేట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండలంలో ఊపందుకున్న రాజకీయాలు.

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 30:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను, ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను తమ తమ పార్టీలలో చేర్చుకోవడంలో దృష్టి సహకరిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే స్థానిక సంస్థల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల జోరు ఏ విధంగా ఉంటుందో చెప్పలేము . బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సీఎం కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేస్తున్న తీరును ప్రజలకు తెలియజేసే విధంగా ముందుకు వెళుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఓటర్ నాడీని తెలుసుకోవడంలో ఇరు ప్రధాన పార్టీల నాయకులు అయోమయ స్థితిలో ఉన్నారు.

# గాజులరామారాన్ని సందర్శించిన గద్వాల్ విజయలక్ష్మి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని పలు సమస్యలను పరిశీలించడానికి వచ్చిన శుక్రవారం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాదపూర్వకంగా మేయర్ ను ఆహ్వానించి రామ్కీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ దగ్గర నడుస్తున్న పనిని, పరికి చెరువును పరిశీలించిన మేయర్ కార్పొరేటర్ జోనల్ కమిషనర్ రాంకీ వన్ మార్వెల్ అపార్ట్మెంట్స్ అధ్యక్షులు వై ఎల్ ప్రసాద్ మేయర్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ రావుల శేషగిరి కి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నగర్ అధ్యక్షులు, సంస్కృతి ఎవెన్యూ అధ్యక్షులు ద్వారకానగర్ అధ్యక్షులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు..

# కట్ట మైసమ్మ చెరువును సందర్శించిన మేయర్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,సూరారం 129 డివిజన్ లో కట్ట మైసమ్మ చెరువును శుక్రవారం సందర్శించిన హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,జోనల్ కమిషనర్ఈ సందర్భంగా రానున్న వినాయక చవితి నిమర్జనం పనులను త్వరగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి సిబ్బందికి, అధికారులకు తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వచ్చే భక్తుల ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 రూపాయల బిళ్ళలతో అమ్మవారి అద్భుత రూపం

గజ్వేల్ ప్రజా గొంతుక



శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అద్భుత రూపాన్ని ఐదు రూపాల నానాల ఉపయోగించి అమ్మ వారి రూపాన్ని రూపొంచి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కలారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, అందరు సంతోషాలతో ఉండాలని చిత్రాన్ని చిత్రించి పూజలు నిర్వహించి అమ్మ వారిని వేడుకున్నామ్మన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారునికి ఆర్థిక సాయం

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు ధనుంజయ్ 6 సంవత్సరాలఎకుమారుడు గత కొన్నిరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకోడానికి ఆర్థిక స్థోమతలేఖ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే హన్మంత రెడ్డి స్పందించి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. అనంతరం మాట్లాడతూ కే.హెచ్.ఆర్ సేవాదళ్ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తమవంతు సాయం ఈ (9666685869) ఫోనే పే నెంబర్ ద్వారా అందించగలరని తెలియజేసారు.



# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రత నిర్వహించారు. డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్.రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్.ప్రమీల దేవాలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రతం,ఉద్యాపన వరతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి , దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దరురి కృష్ణమాచార్యులు,కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్ బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సోమ శ్రీశైలం, యామా వెంకటేశ్వర్లు, బేలిదే అశోక్ ,పబ్బాప్రకాశరావు , తాళ్లపల్లి రామయ్య, దేవరశెట్టి సోమయ్య ,బ్రాహ్మ0డ్లపల్లి బాలచంద్రుడు, శివప్రసాద్, చేపూరి సంతోష్ రామ్ కుమార్, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి,గాయం శ్రీదేవి, పాటి వనజ, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ, కొల్లూరి రత్న మాల, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వం చాటుకున్న చల్లా లక్ష్మికాంత్



రోడ్డు పక్కన దొరికిన 35,000/- నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించిన చల్లా లక్ష్మికాంత్

ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారులు చల్లా లక్ష్మికాంత్ మానవత్వంతో తనకు రోడ్డు పక్కన దొరికిన నగదు 35,000/- రూపాయలను , నగదు పోగోట్టుకున్న రాజేష్ అనే వ్యక్తి కి అందజేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు ఉదయం ప్రముఖ వ్యాపారస్తులు చల్లా లక్ష్మి కాంత్, తన గుమస్తా నరేష్ తో కలిసి నల్లాల బావి రోడ్ లోని తన ఆఫీస్ కు వెళుతుండగా రోడ్డు పక్కన 35,000/- నగదు దొరికింది. నగదుతో పాటు బ్యాంక్ వోచర్ లో ఫోన్ నంబర్ వుండడంతో ఆ నంబరుకు ఫోన్ చేయగా వి, రాజేష్ అనే వ్యక్తి వచ్చి డబ్బు తనదేనని , బ్యాంకులో జమ చేయడానికి వెళుతుంటె దారిలో తన గుమస్తా జేబులో నుండి జారీ రోడ్డు మీద పడిపోయిందని అన్నారు. తన గుమస్తా తన వద్దకు వచ్చి డబ్బు పోయిందని ఏడుస్తూ చెప్పుతుండగా, అంత లోనే డబ్బు దొరికిందని లక్ష్మీకాంత్ ఫోన్ చేశారని సంతోషం వ్యక్తం చేశారు. తనకు దొరికిన నగదును రాజేష్ కు చల్లా లక్ష్మికాంత్ అందజేశారు. తాను పోగొట్టుకున్న డబ్బు తిరిగి దొరకడంతో రాజేష్ సంతోషం వ్యక్తం చేసి చల్లా లక్ష్మికాంత్ కు ధన్యవాదములు తెలిపారు. మానవత్వం ప్రదర్శించి తనకు దొరికిన నగదును పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసిన చల్లా లక్ష్మికాంత్ ను పలువురు ప్రముఖులు, వ్యాపారులు అభినందనలు తెలిపారు.

# నీటిపారుదల పనులపై సమీక్షా సమావేశం

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
భువనగిరి ఆగస్టు 30 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంత్, అధికారులు, ఆయ నియెజకవర్గ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు..



# భవాని శంకర స్వామి దేవస్థానంలో కుంకుమ పూజలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో భవాని శంకర స్వామి దేవాలయంలో మహిళలతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.శ్రావణమాసం వచ్చిందంటేనే ప్రత్యేకమైన పూజలలో మునిగిపోయే మహిళలు ప్రతి సోమవారం తో పాటు శుక్రవారం రోజున దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జిన్నారపు శివకుమార్ ,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్యం నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఆవుల రాజిరెడ్డి.

అతి తక్కువ కాలంలోనే ప్రజల ఆదర అభిమానాలు పొందిన నాయకుడు.
అని కొనియాడిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30 :



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల మధ్య అనునిత్యం ఉంటూ బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం పరితపిస్తున్న నాయకుడిగా, ఆవుల రాజిరెడ్డి. అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన నాయకుడిగా పేరు సంపాదించుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆవుల రాజిరెడ్డిని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా భగవంతుని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున కోరుకుంటున్న బండారి గంగాధర్. ఈ కార్యక్రమంలో బిజెఆర్ యువసేన సభ్యులు కుమ్మరి నాగరాజు, పిల్లి మధు, పెద్దపల్లి మహేష్, పెద్దపులి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదునుగుర్రంపాడు మండలాన్ని ముందంజలో ఉంచాలి. నారాయణరెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలోని గుర్రంపొడి మండలాన్ని ముందంజలో ఉంచాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు శు క్రవారంమండల కేంద్రంలో మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ అధ్యక్షతన సభ్యత నమోదు పై సమావేశం నిర్వహించారు గుర్రంపోడ్ మండలంలో ప్రతి బూతులో 200 సభ్యత్వాలు చేయాలని అలాగే మండలంలో అత్యధిక సభ్యత్వాలు జరగాలని, భవిష్యత్తు లొ మన గెలుపు ప్రస్తుతం చేసే సభ్యత్వల మీద ఆధారపడి ఉన్నదని,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐతరాజు నాగరాజు బీజేవైఎం మండల అధ్యక్షులు తూటుపల్లి రామకృష్ణ, పావనిగుండ్ల లాలయ్య వెంకటాచారి వెంకటాపురం శ్రీనివాస్ జింకల వెంకటేష్ పవన్ కళ్యాణ్ నాగరాజు నగేష్ గోగు రవి పరుశురాం తిరుమలేష్ రవి నరేష్ శివ శివాజీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్ఎస్ విఐపి ఫర్నిచర్ షోరూంను ప్రారంభించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి కొత్తపేట డివిజన్ కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ దగ్గర నాగోల్ రోడ్డు లో ఎస్ఎస్ వీఐపీ ఫర్నిచర్ షోరూమ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి . ఫర్నిచర్ షాప్రోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంట మహేశ్వరం నియోజకవర్గము జనరల్ సెక్రెటరీ అరవింద్ శర్మ , సీనియర్ నాయకులు సాజిద్, లోకసాని కొండల్ రెడ్డి , రామ నర్సింహ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, జగిని రమేష్, శ్యాంసుందర్ గుప్త , జగన్మోహన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సాకారంతో అభివృద్ధి పథంలో శంషాబాద్ మున్సిపాలిటీ

బృందావన్ టౌన్ షిప్ లో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన యువ నాయకులు మురళి కృష్ణ
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు బృందావన్ టౌన్షిప్ శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి సహకారంతో నూతన సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన నాయకులు తోకల మురళీకృష్ణ. ఈ సందర్భంగా యువ నాయకులు తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపాలిటీకి అత్యధిక నిధులు కేటాయించడం జరుగుతుందని ఆదర్శ మున్సిపాలిటీ,జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ నాకు సౌకరిస్తున్న ఎనిమిదో వార్డు ప్రజలు యువకులకు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బృందావన్ టౌన్షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శీలం కృష్ణ మాట్లాడుతూ, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి విజయం సాధించిన తర్వాత బృందావనం టౌన్షిప్లో 99% సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేయడం జరిగిందని, ఇలాగే మా కాలనీకి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతున్నందుకు కౌన్సిలర్ విజయలక్ష్మి కి యువ నాయకులు తోకల మురుస్తుల కృష్ణకు కాలనీవాసుల తరపునప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన శీలం కృష్ణ. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు యువకులు పాల్గొన్నారు

# ముందు పాతబస్తీ ఆక్రమణలు కూల్చాలి

సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ.శ్రీను నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పాతబస్తీతో పాటు సల్కం చెరువులోని ఆక్రమణలను కూల్చాకే.. మిగితా అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ.శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ముందుగా హైడ్రాను పాతబస్తీలో ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించాల్సిందిగా ఆదేశించాలన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సల్కం చెరువులోని ఓవైసీ భవనాల్లో విద్యా సంస్థలున్నాయని, అకడమిక్ ఇయర్ పూర్తయ్యాక వాటిని కూల్చేస్తామంటున్నారని, ఇదే ఫార్ములా ఇతర విద్యాసంస్థలకు ఎందుకు వర్తించదో చెప్పాల న్నారు. హైడ్రాను తెచ్చింది హిందువులపై మాత్రమే ప్రయోగించడానికా? అని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహారం పని తక్కువ పబ్లిసిటీ ఎక్కువ అన్న చందంగా ఉందన్నారు.

# కులగణన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలి!

హైదరాబాదులో దీక్ష చేస్తున్న బీసీ నాయకులకు సంఘీభావం!
మంచిర్యాలలో బీసీ సంఘాల నిరసన ప్రదర్శన!!

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో శుక్రవారం బీసీ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిపిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ బీసీ సంఘాల జేయేసి నాయకులు డిమాండు చేసారు. హైదరాబాదులో ఆమరణ దీక్ష చేపట్టిన బీసీ నాయకులకు మద్దతుగా జరిగిన సంఘీభావ ప్రదర్శనలో వారు పాల్గొని ప్రసంగించారు. మన తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం.. అధికారం లోకి వచ్చిన వెంటనే కుల జనగణన చేస్తామని, బిసి వర్గాలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన పిదప కుల గణన హామీ ఇప్పటివరకు అమలు జరపలేదు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలైందని ఎన్నికల కమిషనర్ ప్రకటించారు. ఇది ప్రజల కిచ్చిన హామీనిభంగ పరచడమేనని బీసీ నాయకులు విమర్శించారు.ఇట్టి విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి బీసీ జన గణన సత్వరం చేపట్టాలని బీసీ ఐక్య కార్యాచరణ కమిటి తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణలో కుల జనగణన చేసి బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసిన తరువాతనే స్థానిక సంస్థల పన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాదులో దీక్ష చేస్తున్న బీసీ నాయకులకు ఒప్పించి దీక్ష విరమింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, బీసీ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ బీసీ నాయకులు శ్రీరామోజు కొండయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామదాసు, యువజన సంఘం నాయకులు గద్దెర్ల చంద్రకాంత్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు నస్పూరి అఖిల్, అర్కాల ఓదెలు, పద్మశాలి సంఘం నాయకులు నాగరాజు, వేముల మల్లేశం, అడిచర్ల రాజయ్య, సోమన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి 15,వ వార్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తూ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నడిపించే విధంగా చక్కదిద్ది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చదువు నేర్పినటువంటితెలుగు ఉపాధ్యాయుడు మోట సత్తయ్య శుక్రవారం రోజున పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని సత్తయ్య చేసినటువంటి సేవలను కొనియాడారు. తదనంతరం సత్తయ్య ఆయన సతీమణి సుజాత ను శాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచారి,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, బండమీద మల్లేష్,అంతటి విజయలక్ష్మి బాలరాజు, కొయ్యడ సైదులు, బొడిగె బాలకృష్ణ, మరియు రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, వెరీగదాల రమేష్,రావుల స్వామి, కొండూరు వెంకన్న,పందుల రాజేష్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీలో



అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కాలనీవాసులు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ కాలనీవాసులు వారి సమస్యలు వారి దృష్టికి తెచ్చిన సందర్భంగా వారికి ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో డ్రైనేజీ పనులను ప్రారంభించినందుకు కాలనీవాసులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్ట రెడ్డి, కర్ణకోట నరేష్, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, కె. శ్రీ హర్ష, ఎన్.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, మదన్ మోహన్, వెంకట్ గౌడ్ తదితరులు,పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖ పనుల పై సమీక్ష సమావేశం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



భువనగిరి పట్టణ శివారు అనాజిపురం గ్రామంలో న్యూ డైమెన్షన్ పాఠశాలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ కూలిపోయే కాళేశ్వరానికి లక్ష కోట్లు ఖర్చు పెట్టింది గత ప్రభుత్వంగత 10 ఏళ్లుగా బునాదిగాని కాలువ, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వలపై వివక్ష చూపించింది.రైతుల ఇబ్బందులు చూసి నాసొంత డబ్బులతో కాలువ పనులు చేయించానని అన్నారు. మన ప్రభుత్వం వచ్చింది నాలుగేండ్లు అధికారంలోనే ఉంటాం. డిజైన్లు, డైమెన్షన్స్ దూరదృష్టి ఉండేలా రూపొందించాలి శాశ్వతంగా పరిష్కారం ఉండేలా డిపిఆర్ లు సిద్ధం చేయాలనీ అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మూసి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు హైదరాబాద్ నగర పొల్యూషనే కాకుండా కెమికల్ కంపెనీల వ్యర్థాలు కూడా కలుస్తున్నాయి మూసి జలాలు హానికరం గా మారాయి భవిష్యత్తులో బస్వాపూర్ రిజర్వాయర్ నుండి గోదావరి నీటిని ఈ కాలువలకు మళ్ళించాలి. శాశ్వత పరిష్కారం అందించే డిపిఆర్ లతో నీటిపారుదల శాఖ మంత్రి ఛాంబర్ లో సమీక్ష చేసి ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు తొలగించాలని అన్నారు.

## ఎలెంట్ ప్రింటర్స్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి




ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో ఎలెంట్ ప్రింటర్స్ ఫ్లెక్సీషాపు ను ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి .కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, ఎలెంట్ ప్రింటర్స్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శివ నందీశ్వర... పోచమ్మ నాగదేవతలలివిగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మాణిక్యమా కూడా గ్రామంలో..

శ్రీ శివ నందీశ్వర మరియు పోచమ్మ నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి దేవతామూర్తుల దయవలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవత మూర్తులను వేడుకున్నారు. తదుపరి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు.

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



అంగరంగ వైభవంగా మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు - పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం లో జరిగిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ పలు అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలహారం బండ్లు మరియు ఘటాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ మరొక్కసారి మహేశ్వరం గ్రామ ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ , మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్ , బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్, చింటూ పోతురాజు బిజెపి బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

గిరిజన మహిళ వలస కూలి వడిత అంజమ్మ గుండెపోటుతో మృతి
ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తనవంతు ఆర్థిక సాయం
పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామ అనుబంధ పంచాయతీ సక్రియ నాయక్ తండకు చెందిన వడితే చంద్రనాయక్ కూతురు అంజమ్మ (40)తన కులి పని నిమిత్తం పూనాకు వెళ్లి వస్తుండగా వికారాబాద్ రైల్వే స్టేషన్ లో గురువారం గుండెపోటు రావడంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మానవత్వం చాటుకొని అంత్యక్రియలకు తన వంతు ఆర్థిక సహాయం అందించారు. తన స్వగ్రామంలో జరుగుతున్న అంత్యక్రియలకు వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల్యాగల చిన్నయ్య, ల్యగల చంద్రయ్య,గజ్జి బాలయ్య, రాజు నాయక్,సక్రియ నాయక్, హనుమంతు,గణేష్,తదితరులు తండావాస్ పాల్గొన్నారు.

# ఓడిన మాట తప్పలే

ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
దేవునిపల్లి గ్రామంలో హై మస్ట్ వీధి దీపాల ఏర్పాటు
సుమారు రూ. రెండు లక్షల విలువైన లైట్లు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థుల హర్షం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






ఎన్నికల్లో ఓటమి చెందిన, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలను పొందుతున్నారు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం సుమారు రూ. 2 లక్షల సొంత నిధులను వెచ్చించి నాలుగు కూడళ్లలో హైమస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామంలో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఓడిన, గెలిచిన గ్రామంలో వీధి దీపాల సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ మాట ప్రకారం అధికారంలో లేకున్నా వీధి దీపాల ఏర్పాటుకు పూర్తిగా సహకరించి ప్రజలకు అందుబాటులోకి తేవడం పట్ల గ్రామస్తులు అంజయ్య యాదవ్ గారి పనితీరును కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో వీధి దీపాల నిర్మాణం పనులు పూర్తవుతావని, వీధిదీపాలను ప్రారంభించేందుకు మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ గ్రామానికి రానున్నారని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తెలిపారు. అంజయ్య యాదవ్ పనితీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు.

## రుణమాఫీకి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి వీరస్వామి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వీరస్వామి పుట్టా పహాడ్ గ్రామంలో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు లక్షల వరకు రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడకుండా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకొని రుణమాఫీకి అర్హులు కావాలని అన్నారు. ముఖ్యంగా పట్టాదారు పాసు బుక్కు,ఆధార్ కార్డు,బ్యాంకు ఎకౌంటు,కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,తీసుకొని గ్రామపంచాయతీలో ఉన్నత అధికారులను సంప్రదించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,గ్రామ ప్రజలు, రైతులు,తదితరులు ఉన్నారు.

# బట్టల షోరూం మరియు ఇరానీ కేఫ్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండల కేంద్రంలో క్లాసిక్ గార్మెంట్స్ (బట్టల) షోరూం, ఎస్పీ చాయిమేల (ఇరానీ కేఫ్) లను ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి.

# మహేశ్వరం, కందుకూరు,బాలాపూర్ మండలాల అధికారులతో సబితా ఇంద్రారెడ్డి సమీక్షా

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం కేంద్రం ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో రైతురుణమాఫీ పై మహేశ్వరం, కందుకూర్, బాలాపూర్ మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో జరుగు సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి : విలేకరుల సమావేశంలో :- సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కందుకూరు,బాలాపూర్ మండలాల రైతులకు ఇప్పటి వరకు 50% రైతులకే రుణమాఫీ జరిగింది.రుణమాఫీ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంమే.రుణమాఫీ చెయ్యడానికి కుటుంటుంబ సభ్యుల వివరాలతో పని ఏముంది?రైతులు కోట్ల రూపాయల విలువ చేసే భూములు తాకట్టు పెట్టి (లక్షల్లో) రుణం తీసుకుంటే వాళ్ళ వివరాలు ప్రభుత్వం వద్ద లేవా అని ప్రశ్నించారు.ఇవన్నీ లోకల్ ఎలెక్షన్స్ వరకు ఆదిచేస్తాం ఇదిచేస్తాం అని సాగదీసి కాలయాపన చేసి ఎలెక్షన్స్ తరువాత (ఎగ్గొతారు) ఎగనామం పెడతారని అన్నారు.పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైతు రుణమాఫీ నుండి దృష్టి మళ్లించడానికే హైడ్రా తెరపైకి తెచ్చారన్నారు.కనీసం రైతుబందు ఇవ్వకుండా రైతులను మరింత ఋణగ్రస్థులను చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.అధికారులను మూడు మండలాల్లో ఎంత మంది రుణం తీసుకున్నారు అని అడగగా దగ్గర సమాధానం లేదు.రుణమాఫీ అయిన వారి వివరాలు మాత్రమే చెప్తున్నారు.

# దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా బిజెపి మెంబర్షిప్ డ్రైవ్

ప్రతి బిజెపి కార్యకర్త ఓ యజ్ఞంలా సభ్యత్వ నమోదు చేయించాలి - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి సభ్యత్వ నమోదు 2024 కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బిజెపి భిన్నమైన పార్టీ అని, ఒక నాయకుడు కోసమో ఒక కుటుంబం కోసమో పనిచేయదు.. దేశం కోసం పనిచేస్తుంది, దేశ ప్రజల కోసం పనిచేస్తుంది. దేశం కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు ఉన్న పార్టీ బిజెపి అని అన్నారు. ఒక సామాన్య కార్యకర్తను రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు, ప్రధానమంత్రిని చేసే పార్టీ బిజెపి అని ప్రధాని నరేంద్ర మోదీ, దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి, సహా ఎంతో మంది మహానేతలు ఒక సాధారణ కార్యకర్తగానే పార్టీ ప్రాస్థానాన్ని మొదలు పెట్టారని అన్నారు నాయకులను తయారు చేయాలంటే కార్యకర్తలు కావాలి పార్టీ కార్యకర్తలను తయారు చేయాలంటే సభ్యత్వం కీలకము అందుకే బిజెపి క్రమం తప్పకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుంది అని అన్నారు. బడంగ్పేట్ కార్పొరేషన్ వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్చార్జి మరియు బడంగ్పేట్ కార్పొరేషన్ ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, బడంగ్పేట్ కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, జనగే పద్మ ఐలయ్య యాదవ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు లాలం సందీప్, పి పుల్లారెడ్డి, టి మల్లేష్ యాదవ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, గుండె నాగార్జున, జోరాల ప్రభాకర్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు గూడెం రామకృష్ణారెడ్డి, మోతిలాల్ నాయక్, జక్కిడి జంగారెడ్డి, వివిధ మోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం వివరించిన నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్**
**గండీడ్ ఆగస్టు 30**



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆఫీసులో పరిగి అసెంబ్లీ ఇన్చార్జి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి కొత్త సభ్యత్వం నమోదు గురించి భూతా అధ్యక్షులకు వివిధ మోర్చాలా నాయకులకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు గండీడ్ మండలంలోని బిజెపి పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి సభ్యత్వ నమోదు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింద టోల్ ఫ్రీ నెంబర్ 880000 2024 నెంబర్ కు సెప్టెంబర్ 6 తారీకు నుంచి మిస్ కాల్ ఇచ్చి నమోదు చేసుకోవాలని అందరికీ తెలియజేయడం జరిగింది ఈ సభ్యత్వం పట్ల ఏమైనా సమస్య ఉంటే 8860 147147 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో, గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పరిగి అసెంబ్లీ ఇన్చార్జ్ శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కటికె వెంకటేష్, జనరల్ సెక్రెటరీ కుడుముల రాజు, నరహరి రెడ్డి, మోహన్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు రవీందర్, ఉపాధ్యక్షులు ఏటే శ్రీను, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నర్సింలు, ఎస్టి మోర్చా అధ్యక్షులు సంతోష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సాంటెం వెంకటయ్య. రెడ్డిపల్లి బోయిని కృష్ణయ్య, కమ్మరి నర్సింహులు, బూతు అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హెచ్.ఐ.వి. నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలు

జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్

ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్:



హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ కొరకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన దిశ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఐ.వి. ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలపై పల్లె దవాఖానాలు, ఆయుషాన్మన్ ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ దిశగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహంచాలని తెలిపారు. జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై పరీక్షలు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీక్షలు నిర్వహించుకొని వైద్య సేవలు పొందాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతో పాటు గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై వివరించాలని, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని నిర్ణీత ఫార్మాట్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, సకాలంలో పరీక్షలు నిర్వహించి టీకాలు వేయాలని, అవసరమైన మందులు అందించాలని, ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ, మందుల పంపిణీ, టెలీ మనస్‌తో పాటు వైద్య-ఆరోగ్యశాఖ పరిధిలో నిర్వహించే రాష్ట్రీయ, జాతీయ కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా. సుధాకర్‌నాయక్, వైద్యాధికారులు డా. ప్రసాద్, డా. సీతారామరాజు, డా. ఎస్.అనిత, డా. అనిల్, డి.పి.ఓ. ప్రశాంతి, ఎయిడ్స్ జిల్లా అధికారి నీలిమ రాజేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కొరకు రేషన్ కార్డ్ లేని రైతుల కుటుంబ వివరాలు

ప్రజా గొంతుక ఆగస్టు 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో మండల కేంద్రంలో గల రైతు వేదిక లో రేషన్ కార్డు లేని రైతుల నుండి కుటుంబ నిర్ధారణ కొరకు కుటుంబ నిర్ధారణ ధ్రువీకరణ పత్రం మరియు కుటుంబ సభ్యుల యొక్క ఫోటో అప్లోడ్ చేస్తున్న డివిజన్ స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్. రుణమాఫీ కొరకు కుటుంబ నిర్ధారణ ఫోటోలను పొందుపరచడం జరిగినది.ఈ కార్యక్రమం లో డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్,మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు మరియు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం మాణిక్యమ్మ గూడా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయాల్లో శ్రీ శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి . కి పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి గ్రామ పెద్దలతో కలిసి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి.నూతనంగా కొలులుదీరిన శ్రీ శివ నందీశ్వర, పోచమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్టా దేవుళ్ళకు పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు..సబితమ్మ మాట్లాడుతు చక్కటి హహ్లాదకర వాతావరణంలో నిర్మించిన ఆలయాల్లో కొలువుదీరిన దేవుళ్ల చల్లని దీవెనలు మణిక్యమ్మ గూడ వాసులతో పాటు మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరి పై ఉండాలని అన్నారు

కార్యక్రమంలో

పిఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్,సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, కొత్తపల్లి దేవవరం గౌడ్,సయ్యద్ ఆదిల్ అలీ,శ్రీశైలం,ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి






ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్

ప్రజా గొంతుక ఆగస్టు 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్నటువంటి నాన్ టీచింగ్ వర్కర్స్ బేసిక్ నిర్ణయించి వేతనాలు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,రిటర్మెంట్ వయసు 65 సంవత్సరాలు చేయాలని కేజీబీవీ లలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిపై లింగ వివక్ష మానుకోవాలని డిమాండ్ చేస్తూ లిఫ్ట్ చేయు అనుబంధ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్.ఆధ్వర్యంలో నాటిక సిబ్బంది భారీ సంఖ్యలో హైదరాబాద్ కు తరలి జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కమల హరిత సమ్మక్క కవిత భారతి లక్ష్మి సుశీల భద్రమ్మ సుహాసిని సారక్క విజయలక్ష్మి సునీత మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భా జ పా మంగపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం



మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (30) : మంగపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం మండల అధ్యక్షులు పల్నాటి సతీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు గారు, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు గారు,జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు యాకుబ్ పాషా గారు సీనియర్ నాయకులు సామ మోహనరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పగిడిపెల్లి చంద్రం గారు మండల కార్యదర్శి నిడదవోలు శ్రీనివాస్ గారు మండల ఉపాధ్యక్షులు చీకట్ల యాక స్వామి గారు, మండల ప్రధాన కార్యదర్శులు చల్ల రాంకీ, ఇందారపు ప్రతాప్, గారు హాజరు కావడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం లో ముఖ్య అథిదులు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు గారు,మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమం ప్రతి 6 సంవత్సరాల ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమం సెప్టెంబర్ 2 వ తారీఖు ప్రారంభం కానున్న సందర్భంగా మంగపేట మండలం బూత్ స్థాయి లో సభ్యత్వ నమోదు ప్రతి ఒక్క నాయకులు ప్రజలతో మమేకమై చేయాలని సభ్యత్వ నమోదు బూత్ కి కనీసం 200 చొప్పున టార్గెట్ తో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేయాలని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధి కి కొత్త నిర్వచనం ఇచ్చే వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు పోతున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారికి మద్దతుగా భారతీయ జనతాపార్టీ బలం చేకూర్చే విధంగా కార్యకర్తలు ముందుండాలని మంగపేట మండలం జిల్లా లో నెంబర్ వన్ గా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మోర్చా నాయకులు మండల కన్వీనర్ అలువాల ప్రవీణ్ కో కన్వీనర్,ఎంబటి నవీన్ కటాకజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత



ప్రజా గొంతుక /ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన చిందం సాలమ్మ అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం బీర్ల యువసేన అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత ఆధ్వర్యంలో విద్యా విధానం పై అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మహిళా సాధికారిత ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ నందు నూతన విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా సాధికారిత మరియు మహిళలు బాలికలు రక్షణ కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి బాల్య వివాహాల గురించి సోషల్ మీడియా సోషల్ మీడియా వల్ల జరిగే జరిగే అనర్థాల పై అవగాహన కల్పించడం జరిగింది. వారికి ప్రత్యేకమైన హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఉందని హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వరూప రాణి,స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ పవిత్ర పాల్గొన్నారు.



## బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో

# పాల్గొన్న జువాడి బ్రదర్స్...



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని యెకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని జువ్వాడి బ్రదర్స్ కు అందజేశారు. అనంతరం భక్తుల విన్నపం మేరకు ( ఎస్.డి.ఎఫ్) నిధులతో ఆలయ ప్రాంగణంలో బోర్ వేశారు.. ఈ బోర్ ప్రారంభోత్సవాన్ని జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు,యెకీన్ పూర్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిది: ఎమ్మెల్సీ కోటిరెడ్డి.




(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రతినిధి) షేక్ షాకీర్

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంత్రిపురారం మండల కేంద్రంలోరైతు వేదిక నందునియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి 11 లక్షల 21 500 రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులుయం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటుత్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,పి.ఏ.సియస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్,అనుముల శ్రీనివాస్ రెడ్డి రైతు బంధు జిల్లా మాజీ డైరెక్టర్,యువ నాయకులు కోటిరెడ్డి, బైరం కృష్ణ, జార్జి రవి, మహిళా అధ్యక్షురాలు వనజ రెడ్డి, కొనతాలపల్లి తాజా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, త్రిపురారం మాజీ ఉప సర్పంచ్ జానకిరామ్ రెడ్డి,నగిరి శ్రీనివాస్,వార్డ్ నెంబర్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి – హిందూ జ్ఞాన వేదిక – త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు పోలోజు నర్సింహా చారీ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శుక్రవారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానుల వారు శుక్రవారం పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్య,సన్నాయిల తో,భగవద్గీత శ్లోకాలతో,జయ ద్వానాల మధ్యల జనగామ వివర్స్ కాలనీ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వీవర్స్ కాలనీ నుండి గ్రైన్ మార్కెట్ వరకు ఈ కార్యక్రమం జరిగింది. హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ,భువనగిరి,చేర్యాల కమిటీ సభ్యులు మరియు వివర్స్ కాలనీ భక్తులు,చిలుమోజు సోమయ్య,ఎనగందుల వెంకటేష్, రవీందర్,చంద్రశేఖర్,లక్ష్మీనారాయణ,సంతోష్,మల్లేష్,పోలోజు ఉప్పయ్య,కనుకయ్య,శ్రీనివాస్, రాజు,మురళి,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడైతే నివాసం ఉంటున్నారో ఆ వార్డ్ ఓటరుగా గుర్తింపునివ్వాలి



/తెలంగాణ ఉద్యమకారులు జెనిగల నరసింహ
ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు జెనిగల నరసింహ మాట్లాడుతూ గ్రామాలలోని వార్డులో ఉన్నటువంటి ఓటర్లను అదే వార్డులో ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొంతకాలంగా ఒక ఏరియాలో ఉన్న ఓటర్ను ఇంకొక ఏరియాలో ఓటరుగా నిర్ణయించడం జరుగుతుంది. కాబట్టి అట్ల కాకుండా ఏ ఏరియాలో ఐతే ఉంటున్నారో ఆ ఏరియా లోని వార్డులోనే ఆ ఓటర్ను ఉంచాలని కోరుతూ, ఎక్కడ నివాసం ఉంటున్నారో, ఆ నివాసం ఉన్నటువంటి ఏరియాలో ఏ వార్డ్ లో అయితే ఉంటుందో అవార్డులోనే ఓటరుగా నిర్ణయించాలని అధికారులను ఆయన కోరారు. దయచేసి అధికారులు సవరణ చేసి సవరించాలని కోరారు. ఆ ఏరియాలో ఉన్నటువంటి వ్యక్తి వార్డ్ నెంబర్ గా గెలిస్తే ఆ ఏరియా అభివృద్ధి చేయడానికి అనుకూలంగా ఉంటుందనీ ఆ ఏరియకాని వ్యక్తి వచ్చి ఎక్కడినుండో పోటీచేసి గెలిచిన తర్వాత మొకం కూడా చూపించకుండా వెళ్లిపోతున్నారు. కాబట్టి అభివృద్ధి నీ పట్టించుకోకుండా పనులు ఆగిపోతున్నాయి. దయచేసి అధికారులు ఓటర్ లిస్టును ఆ ప్రాంత వాసులను ఆ వార్డ్ లోనే ఓటర్ గా గుర్తింపు చేయాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జెనిగల శ్రీశైలం, ఓటర్లు తెలంగాణ ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్య నమోదు కార్యక్రమం.




ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30 :

మెదక్ జిల్లా.శివ్వంపేట మండలంలోని చండి ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ శివ్వంపేట సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి రావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో అత్యధిక స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగాలని తెలియజేశారు. అలాగే త్వరలో జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దపులి రవి , మండల ప్రధాన కార్యదర్శిలు అశోక్ సాదుల , సుదర్శన్ , సీనియర్ నాయకులు కొండల్ రావు , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, వెంకట్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎరుకలు బిక్షపతి, మాజీ సర్పంచ్ గోప్యా నాయక్, కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు భాస్కర్, ఎస్టి మోర్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరుకు కృషి..

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

The Hon'ble Chief Minister desires that the treatment of Smt Sabeena Begum, W/o Sri Abdul Raheem, H.No.4-3-146, Ravindra Road, Korutla, Jagtial Dist. PIN-505326 to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only)

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Srinivas Aadi,
Hon'ble Vemulawada - Govt WHIP

Copy to:
Smt Sabeena Begum,
W/o Sri Abdul Raheem,
H.No.4-3-146, Ravindra Road, Korutla, Jagtial Dist. PIN-505326

కోరుట్ల పట్టణ రవీంద్ర రోడ్డు కాలనీకి చెందిన సబీనా బేగం అనారోగ్య సమస్య వలన అత్యవసర చికిత్స అవసర ఉన్న విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి రాగానే ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆస్పత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా కోరుతూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సబీనా బేగం కుటుంబ సభ్యులైన పీర్ మమ్మద్ కు అందజేయడం జరిగింది అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరుకు కృషిచేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సబీనా బేగం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ రైతులకు చేసింది సున్నా

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది సున్నా అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారని వార్తలపై ఆయన ఓ రేంజ్‌లో సెటైర్లు వేశారు. ఆయన సీఎంగా ఉన్న నాడు.. ఎన్నడూ రైతుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితమై ప్రగతి భవన్‌లోకి ఎవ్వరినీ రానివ్వకుండా, సెక్రటేరియట్ వెళ్లకుండా బాధ్యతారహితంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఆనాడు రైతుల వైపు ఉండి కొట్లాడింది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నోందని.. సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్, మంత్రుల సమీక్షలు నిత్యం కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హెూదాలో సభకు హాజరు కావాలని సీఎం రేవంత్ స్వయంగా ఆహ్వానించారని అయన తెలిపారు. పరిపాలనలో భాగంగా ప్రతిపక్ష నాయకుడి హెూదాలో ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరినా.. కేసీఆర్ ఒక్కరోజు మాత్రమే సభకు హాజరవ్వడం పట్ల ప్రజలపై ఆయనకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. మళ్లీ నేడు కేసీఆర్ ప్రజాక్షేత్రం రాబోతున్నాడంటూ బీఆర్ఎస్ నేతలు స్టేట్‌మెంట్లు ఇవ్వడం హస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఎద్దేవా చేశారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి...

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ మరియు హెడ్ కానిస్టేబుల్ లను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి. పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఎం. సర్కార్ సబ్ ఇన్స్పెక్టర్. జన్నారం పోలీస్ స్టేషన్ 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 41 సంవత్సరముల 02 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది.వి. శంకరయ్య హెడ్ కానిస్టేబుల్, మంథని పోలీస్ స్టేషన్,1993 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 31 సంవత్సరముల 15 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు మధు, సంపత్, సూపరింటెండెంట్ సంధ్య, సిసి పవన్ రాజ్, గౌస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలలో హెచ్. ఐ.వి. స్క్రీనింగ్ పరీక్షలు

యం.ఎల్.హెచ్.పిలకు శిక్షణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



కమీషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ (తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటి) ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయల యందలి సమావేశ మందిరం లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లెదవాఖాన) లలో పని చేయుచున్న యం.ఎల్.హెచ్.పిలకు హెచ్.ఐ.వి. స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుటకు ఒక రోజు (1) శిక్షణ నిర్వహించామని డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అదికారి, పెద్దపల్లి అన్నారు. ఇప్పటి నుండి జిల్లాలోని వివద ఆసుపత్రులలో గల ఐ.సి.టి.సి కేంద్రములతో పాటు పల్లె దవాఖానలో కూడా హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమములో డా. జి. అన్నప్రసన్న కుమారి, ఎ.డి.పి.హెచ్.ఒ, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ మెనెజర్, కె. సురెందర్ రెడ్డి,పి. ఆర్. శ్రీనివాస్, జిల్లా ఐ.సి.టి.సి. సూపర్ వైజర్,జి. శంకర్, కట్కూరి శంకర్, సత్యానందం మరియు రవికుమార్ జిల్లా ఐ.సి.టి.సి. కౌన్సిలర్ లు పాల్గొన్నారు.సుల్తానాబాద్ లో ప్రైవేట్ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. కె. ప్రమోద్ కుమార్ కార్యాలయ సిబ్బందితో ఆకస్మికంగా సుల్తానాబాద్ లో నిర్వహించుచున్న ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ నిర్వహించారు. అనుమతులు లేకుండా నడుపుచున్న పిల్లల ఆసుపత్రి మరియు రెండు (2) దంత వైద్యశాలలకు నోటిసులిచ్చి అనుమతులు పొందే వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశాం అని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నడిపే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు. ప్రతి ఆసుపత్రి నందు ధరల పట్టిక, సేవలు అందించు డాక్టర్ల వివరాలు మరియు సేవల వివరాలను రిసిప్షన్ కౌంటర్ లో ప్రదర్శించాలి అని అన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిన.

## కామారెడ్డి జిల్లా. కలెక్టర్.

ప్రజాగొంతుక.కామారెడ్డి టౌన్ ఆగస్టు. 30.
కామారెడ్డి 30 ఆగస్టు 2024.



కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.. జిల్లాలో వైరల్ ఫెవర్ కేసులు, డెంగ్యూ జ్వరం కేసుల సంఖ్య పెరుగుతున్నందున జిల్లా ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల గురించి ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను తిరిగి ఇన్ పేషంట్ గా అడ్మిట్ అయిన రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. జ్వరం కేసుల తీవ్రత దృష్ట్యా జిల్లా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి మరియు వైద్యులు సకాలంలో స్పందించాలి అని సూచించారు..ఆసుపత్రిలో గల మందుల కొరతను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగు ఏర్పాటు చేస్తాను అని తెలిపారు. వైద్యుల కొరత లేకుండా నియామక ప్రక్రియ చేపట్టాలి అని సూచించారు. జిల్లాలోని ఏయే మండలాల నుండి ఎక్కువ జ్వరం కేసులు వస్తున్నాయి అని ఆరా తీసి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ ని ఆదేశించారు. ఆసుపత్రిలో ఇన్ పేషంట్ గా అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న డెంగ్యూ పాజిటివ్ కేసులను ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఈ సీజన్లో వ్యాధులు అధికంగా ప్రభావం చూపుతాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఆసుపత్రిలో సానిటేషన్ మైంటైన్ చేస్తూ రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు...

ప్రజా గొంతుక జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాల లో మండల విద్యాధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "అండర్ 14 మండల స్థాయి" కబడ్డీ పోటీల్లో విద్యోదయ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయి కి ఎంపికైన విద్యార్థులు టీ. సాత్విక్, కె సాత్విక్, ఎం. హేమంత్, కె.కౌశిక్, బి. లక్ష్మణ్, జె.శివకుమార్, జె.సుక్రిత్, టీ. జోగేంధర్, ఎం. స్నేహిత్, బి.రాము ఎం. సాకేత్ లను విద్యోదయ స్కూల్ కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్ యేబూషి జ్యోతి, డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ , అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి అభినందించారు.

## డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా

## ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు...

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, గోదావరిఖని మరియు మంచిర్యాల జోన్ పరిధి జైపూర్.ఎస్టిపిపి పి చెన్నూర్ లలో కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., తో కలసి పరిశీలించారు. కమీషనరేట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్, రామగుండం, గోదావరిఖని జైపూర్ ఎస్ టి పి పి ప్లాంట్, చెన్నూర్ లలో పలు శంకుస్థాపన చేసే స్థలాలు, సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, సిఐలు, ఎస్ఐ పాల్గొన్నారు.










## మేధో దివ్యాంగ విద్యార్థుల

## టి.ఎల్.ఎం కిట్ల పంపిణి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

స్థానిక భవిత కేంద్రం లో , కేంద్ర ప్రభుత్వ జాతీయ మేధో దివ్యాంగ వ్యక్తుల సాధికారిత సంస్థ (ఎన్.ఐ.ఈపి.ఐ.డి), సికింద్రాబాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో వివిధ పాఠశాలల్లో చదువుతున్న మేధో దివ్యాంగ విద్యార్థుల బాల బాలికలకు మొత్తం 15 మందికి టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్ కిట్లు (టి.ఎల్. ఎం) జిల్లా విద్యాధికారి డి.మాధవి చేత పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఈ.ఒ మాట్లాడుతూ,, ప్రతిరోజు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లి తండ్రులు ఇంటి వద్ద , పాఠశాలలో ఈ టి.ఎల్.ఎం కిట్లు వినియోగించుకునేలా చేసి వారి సామర్థ్యాల పెంపుదలకు తల్లి తండ్రులు , ఉపాధ్యాయులు దోహదం చేయాలని తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈపి.ఐడి సంస్థ కోర్డినేటర్ ఎస్.లకన్ బాబు , మండల విద్యాధికారి టి.సురేందర్ కుమార్, జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ అజిమొద్దిన్ డబీర్, విలీన విద్య రిసోర్స్ ఉపాధ్యాయులు, సి.అర్.పి లు, దివ్యాంగులు, మరియు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.





# దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద ప్రాజెక్టు పై సమీక్షించిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**





ములుగు ఆగస్టు 30: రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత లో దేవాదుల ప్రాజెక్ట్ మార్చి, 2026 నాటికి పూర్తిచేసి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ములుగు జిల్లా జె చొక్కారవు దేవాదుల ప్రాజెక్టుకు చేరుకోగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, శాసన మండలి డెప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్, శాసనసభ్యులు పుష్పగుచ్చాలు అంధించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ లతో శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం, జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క), శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,నీటి పారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకోవడమే కాకుండా గోదావరి జలాల తరలింపు, వారి నియోజక వర్గాల్లో నీటిపారుదల కు సంబంధించిన ప్రాజెక్టు ల, కాలువల పెండింగ్ పరిస్థితులపై ఆయా శాసన సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకొని, ఆయా ప్రాజెక్టు లపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుట కు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. 2008 సంవత్సరం శిలాఫలకం వేయబడ్డ దేవాదుల ప్రాజెక్టును 2026 సంవత్సరం మార్చి లోపు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించి గోదావరి జలాలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. దేవాదులఎత్తిపోతల పథకం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత లో పెట్టింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ పనులను నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.నిర్దేశిత గడువులోగా దేవాదుల పూర్తి చేసి 5 లక్షల 57 వేల ఎకరాల కు నిరందిస్తామని అన్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజి కట్టడం వల్ల 300 రోజుల పాటు 60 టిఎంసీ ల సాగునీరు ఎత్తిపోతల ద్వారా అందిస్తామని అన్నారు. దీని ద్వారా(వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.చత్తీస్గడ్ ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ ఓ సి సేకరించి సమ్మక్క సాగర్ బ్యారేజ్ లో నీరు నిల్వ చేస్తామన్నారు. దేవాదుల ప్రాజెక్టునకు సంబంధించిన పెండింగ్ బిల్లులు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెండింగులో ఉన్న భూ సేకరణ కోసం ఇరిగేషన్ శాఖ బలోపేతం కోసం 700 మంది సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను, 18 వేల లక్షర్ లను ఔట్ సోర్సింగ్ పై నియమించామని తెలిపారు.మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91% పనులు పూర్తి అయినాయి. మిగిలిన పనులు పూర్తి చేసి 2025 మార్చి నాటికి 89 వేల 312 ఎకారాల కొత్త ఆయాకట్టుకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2004 – 2005 లో అప్పటి ప్రభుత్వం 6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును కాలక్రమంలో పేజ్–2, ఫేజ్–3 లుగా విస్తరించడంతో 17 వేల 500 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు 14 వేల 188 కోట్ల ఖర్చు తో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారుమొత్తం భూసేకరణ 33 వేల 224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30 వేల 268 ఎకరాలను సేకరించినారు. మరో 2 వేల 957 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి దశలో 3 రిజర్వాయర్ లు, 4 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 24 వేల ఎకరాల ఆయకట్టుకు 350 క్యూసెక్కుల నీరు అందించినారు. అదేవిదంగా రెండో దశలో 9 రిజర్వాయర్లు, 7 పంప్ హౌజ్ ల ద్వారా 1 లక్షా 93 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించినామన్నారు.తుది దశకు చేరుకున్న మూడో దశ పూర్తి అయిన పక్షంలో 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టుకు 10 పంప్ హౌజ్ ల ద్వారా 1750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మల్టీ స్టోరేజి ఎత్తిపోతల పథకంగా పేరొందిన ఈ ప్రాజెక్టులో గోదావరి నీటి మట్టం నుండి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తి పోయనున్నారు. మొత్తం 39.16 %టీజ% ల నీటిని ప్రతి సంవత్సరం 170 రోజులు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందన్నారు.సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ ద్వార 300 రోజులు 60 టి యం సి ల గోదావరి జలాలను ఉపయోగం లోకి తిసుకోస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లలో ప్రతి ఎకరానికి నీరు అందెల చూస్తామని అన్నారు.1100 కోట్ల రూపాయలతో కాలువలలో పూడిక తీయుటకు జంగల్ క్లియరెన్స్ కు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కొరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు .సమీక్షా సమావేశం లో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు చిత్త శుద్దితో , నిజాయితీ తో పూర్తి సమర్ధత తో పని చేయాలనీ నిరంతరం అందుబాటు లో ఉండాలని తెలిపారు , రాష్ట్ర రెవెన్యు, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ 2008 సంవత్సరంలో దేవాదుల ప్రాజెక్ట్ కు శంఖుస్తాపన చేయడం జరిగిందని , సుమారు 15 సంవస్సరాలు ఈ ప్రాజెక్ట్ పనులు నత్త నడక గా ఉన్నాయ,ని 2026 మార్చ్ నాటికి అత్యంత ప్రాదాన్యత ఇస్తూ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.సుమారు ఇంకా 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉందని , రైతులను రాజు ను చేయడమే ఉద్దేశ్యం తో ప్రాజెక్ట్ లకు అధిక ప్రాదాన్యత ఇస్తూ అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తామని తెలిపారు.ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర తో ఉన్న సమస్యను పరిష్కరించడం కోసం అధికారులను ఆ రాష్ట్రానికి పంపించడం జరిగిందని అన్నారు.సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ స్టోరేజ్ చేసిన నీటిని లిఫ్ట్ చేటడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ద్వారా ములుగు నియోజకవర్గానికి సాగు నీరు రావడం లేదని,కన్నాయిగూడెం ప్రాంతంలో తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాల న్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఎటురు నాగారంలలో కెనాల్స్ పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. ఆకల ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. పేదరికాన్ని తగ్గించడానికి సాగునీరు పెంచడమే పెద్దమ్మ కర్తవ్యమని అన్నారు. రామప్ప నుండి పాకాల పోయే ప్రాంతంలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందించుటకు కాలువలు నిర్మించాలని కోరారు. రామప్ప నుండి లక్నవరానికి కెనాల్ మంజూరు చేశారని, కానీ ఇప్పటివరకు భూసేకరణ జరగలేదన్నారు. రామప్ప లక్మవరం లింక్ను త్వరగా పూర్తిచేయాలని మంత్రి సితక్క కోరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ నిర్మాణం జరిగిన అనంతరం దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని నిరంతరం లిఫ్ట్ చేసే అవకాశం వచ్చిందని అన్నారు.300 రోజులు నీటిని లిఫ్ట్ చేయడం ద్వారా 6%శీ% టి యం సి ల గోదావరి జలాలను ఉపయోగించుకోవచ్చు.దీని ద్వారా అనేక ప్రాంతాలకు సాగు నీటిని అందుతుందని అన్నారు.3 వెల ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని ఫెజ్ 3 లో రామప్ప వరకు గోదావరి నది జలాలను మళ్లించడం జరిగిందని రామప్ప నుంచి ధర్మసాగర్ వరకు ధర్మసాగర్ నుంచి ఇతర ప్రాంతాలకు నీటిని మళ్ళిచాల్సి ఉంటుందని దానికోసం టన్నెల్ ను పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు.శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజు,గండ్ర సత్య నారాయణ, యశశ్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్ తమ తమ నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్, కాలువల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ తదితరసాగునీటి సమస్యలు గురించి మంత్రులకు వివరించారు.ఈ సమావేశంలో కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, నీతిపారుదల శాఖ ఈ ఎన్ సి, ఎస్సీ, ఈఈ లు, డి ఇ లు, సంబంధిత శాఖల అధికారులు, ఏజెన్సీలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం :: రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.**



ములుగు ఆగస్టు 30: రైతును రాజు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం, సహాయం చేస్తూ రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు.గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ములుగు జిల్లాలో పని చేసే ఉద్యోగులు అందరూ కూడా మంచి సామర్థ్యం నైపుణ్యాలు ఉన్నవారే పని చేస్తున్నారని అదే విధంగా తమ సామర్థ్యాలను పదును పెడుతూ నూతన ఆలోచనలు, నూతన విధానాలు పరిపాలన కి తీసుకురావాలని ఉద్యోగుల కు సూచించారు. ఉద్యోగులు పని చేసే ప్రాంతాలలో తలెత్తే సమస్యలను ఏ విధంగా పరిష్కరిచాలోఆలోచించాలని , అధికారులు ప్రజలకోసం చేసే మంచి పనులు చరిత్ర లో నిలిచిపోతాయని, జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి పోటీ తత్వం తో పని చేస్తూ ములుగు జిల్లాను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకురావాలని అన్నారు.అంతకుముందు మండల కేంద్రంలో ఫిష్ మార్కెట్ నుంచి వై జంక్షన్ వరకు సి ఆర్ ఆర్ 75 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను, సుమారు 30 లక్షల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం అదనపు గదుల భవనం ను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజ్ప్రిన్సిపాల్ మెహన్ లాల్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు, వైద్య అధికారులు, మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై మేనేజర్ రాంపతి , ఎంపీడీవోరాజ్యలక్ష్మి, ఎంపీఓ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్:**





దేశానికి భావిపౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయకర్త కె. నాగేశ్వర్‌రావు, జోనల్ అధికారి హెచ్.అరుణకుమారి లతో కలిసి టి.జి.ఎస్. డబ్ల్యు,ఆర్. ఎస్. ప్రిన్సిపాళ్ళు, కరస్పాండెంట్లు, భవన యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి భావి పౌరులను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన, క్రీడా రంగంలో తర్ఫీదు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని 9 టి.జి.ఎస్. డబ్ల్యు,ఆర్. ఎస్. పాఠశాలలలో 4 పాఠశాలలు ప్రైవేట్ భవనాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పాఠశాలల భవనాలకు యజమానుల సమన్వయంతో మేజర్, మైనర్ మరమ్మత్తులు, (డ్రైనేజీ వ్యవస్థ, చెదల నివారణ, బోర్ వెల్స్, తలుపులు, నల్లా కనెక్షన్లు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల స్వంత భవనాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను పరిశీలించాలని, పూర్తి వివరాలతో నివేదిక అందించినట్లయితే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మందుల వివరాలు అందించినట్లయితే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిథిలావస్థ భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలను వీలైనంత త్వరగా సురక్షిత భవనాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలల భవనాల సమీపంలో వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనా తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.